**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.14-01-2022.**

**<u>కర్ఫ్యూ ఆంక్షలు మరియు 144వ సెక్షన్ నిబంధనల ఉల్లంఘనలపై కేసులు నమోదు</u>**

***<u>అకారణంగా రోడ్లపై తిరిగితే వాహనాలు సీజ్</u>***

కరోనా కేసులు విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా, వైరస్ వ్యాప్తి నియంత్రణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో 144వ సెక్షన్ నిబంధనలను మరియు కర్ఫ్యూ ఆంక్షలను ఉల్లంఘించి వ్యాపార సంస్థలు తెరచిన వారిపైన మరియు అకారణంగా రోడ్లపైకి వచ్చిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**ఇందులో భాగంగా ది.14.01.2022వ తేదీన (అనగా 13 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 14 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు) కర్ఫ్యూ ఆంక్షలను మరియు 144వ సెక్షన్ నిబంధనల ఉల్లంఘనలపై విపత్తు నిర్వహణ చట్టం 2005 ప్రకారం 1 కేసు మరియు జనావాస ప్రదేశాలు, వాణిజ్య సముదాయాలు, రెస్టారెంట్లు మరియు వాహనదారులపై చట్టాల ఉల్లంఘనలపై 1634 చలానాలు నమోదు చేసి రూ.5,24,530/-ల జరిమానా విధించడం జరిగింది. అలాగే మాస్కులు ధరించకుండా తిరుగుతున్న వారిపై 312 చలానాలు నమోదు చేసి రూ.37,440/-ల జరిమానా విధించడం జరిగింది.**

కరోనా వ్యాప్తిని కట్టడి చేయడానికి ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారు. కావున విజయవాడ నగర ప్రజలు కరోనా వైరస్ వ్యాప్తిని నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ 144వ సెక్షన్ నిబంధనలు మరియు కర్ఫ్యూ ఆంక్షలను పాటించి పోలీసు శాఖకు సహకరించాలి. ముఖ్యంగా అకారణంగా రోడ్లపై తిరిగే వారిపై ఉపేక్షించకుండా కేసులు నమోదు చేయడంతో పాటు వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. అలాగే నిర్ధేశించిన అత్యవసర సేవలు మినహా కర్ఫ్యూ సమయంలో అన్ని దుకాణాలను మూసివేయాలి. మినహాయింపు ఉన్న సేవలకు సంబంధించి డ్యూటీ పాస్ మరియు ఐ.డి. కార్డు అలాగే వైద్య సహాయం నిమిత్తం హాస్పిటల్‌కు మరియు మందుల కొనుగోలుకు మెడికల్ షాపులకు వెళ్ళే వారి వద్ద సంబంధిత మెడికల్ ధృవ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి. పైన పేర్కొన్న నిబంధనలకు భిన్నంగా వ్యవహరించిన వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీస్ కమీషనర్ గారు తెలియజేశారు.

-- xx --